# నిష్పక్షపాతంగా ఎన్నికలు

- జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరగాలి
- అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి
- జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- సమస్యాత్మక ప్రాంతాలను మ్యాపింగ్ చేయాలి
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల
- ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో సమీక్షా సమావేశం
- ఎన్నికల్లో విధులు కేటాయించిన సిబ్బందికి దిశానిర్దేశం

**శామ్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో పోలీస్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్సు టీము, వీడియో సర్వైలెన్సు టీము, వీడియో వ్యూయింగ్ టీము, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, యంపిడిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎన్నికల్లో విధులు కేటాయించిన సిబ్బందికి దిశానిర్ధేశం చేశారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరగాలని చెప్పారు. ఎన్నికల విధులు పట్ల సిబ్బంది సమగ్ర, స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున పటిష్ట పర్యవేక్షణ జరగాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 1950, సి విజిల్ యాప్‌కు వచ్చిన పిర్యాదుల దరఖాస్తులు తక్షణ విచారణ నిర్వహించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో సిబ్బందికి ఎన్నికల విధులు నిర్వహణ పట్ల సమగ్ర అవగాహనకు నిరంతర సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. కమ్యూనికేషన్, ట్రాన్స్పోర్టు ప్రణాళిక తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారిగా రూటు మ్యాపులు తయారు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో సెక్టోరియల్ అధికారులు విధులు చాలా ప్రధానమైనవని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలను మ్యాపింగ్ చేయాలని చెప్పారు. జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్చైర్లు వంటి మౌలిక సదుపాయాలు ఉండాలని చెప్పారు. మండలస్థాయిలో యంపిడిఓలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పర్యవేక్షణ చేయాలని చెప్పారు. తాను పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తానని ఏర్పాట్లులో లోటుపాట్లు




లేకుండా సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహణ పట్ల నిబద్దత, అంకితభావం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరిగినా ఎన్నికల సంఘ నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. విధులు కేటాయించిన సిబ్బందికి ఎలాంటి మినహాయింపులు లేవని, ప్రతి ఒక్కరూ ఎన్నికల విధుల్లో భాగస్వాములు కావాలని చెప్పారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెకో పోస్టుల్లో పటిష్ట పర్యవేక్షణ ఉండాలని చెప్పారు.

ఎన్నికలు నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని, ఏదేని సమస్య వస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని చెప్పారు. లైసెన్సు కలిగిన పిస్టల్స్ను పోలీస్ శాఖకు సరెండర్ చేయాలని, సరెండర్ చేయని పక్షంలో లైసెన్సులు రద్దు చేస్తామని చెప్పారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లుకు అనుమతి లేదని చెప్పారు. నగదుతో రవాణా చేయు వ్యక్తులు తగిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని, సీజ్ చేయబడిన నగదు విడుదలకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటి ఉంటుందని, పరిశీలన తదుపరి విడుదల చేస్తామని ఆయన చెప్పారు. 10 లక్షలు దాటితే ఆదాయపు పన్ను అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్రింటు, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలలో వచ్చే వార్తలపై పర్యవేక్షణ ఉంటుందని తప్పుడు సమాచారం పోస్ట్ చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సభలు, సమావేశాలు, మైకు, ర్యాలీల కొరకు సువిద యాప్ ద్వారా అనుమతులు కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్రాజు, డిఆర్డీ రవీంద్రనాథ్, భద్రాచలం ఎఎస్పీ పరితోష్ పంకజ్, అన్ని డివిజన్ల డిఎ స్పిలు, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, యంపిడిఓలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేశా... ఆశీర్వదించండి

- పినపాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయం
- సీఎం కేసీఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం తథ్యం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే వివరించాలి
- రాష్ట్రంలో పేద వర్గాలకు అండగా సీఎం కేసీఆర్
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎంపీ మాలోత్ కవిత
- పినపాక మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**శామ్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధి చేశానని.. పినపాక నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలి, ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం తథ్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే వివరించాలని, ఈ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని, రాష్ట్రంలో పేద వర్గాలకు అండగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత తెలియజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ. బయ్యారం గ్రాస్ రోడ్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు, పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరయ్యారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రధాన ఎజెండాగా భావించి పార్టీ బలోపేతం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే వివరించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. 47 రోజులపాటు గ్రామాలలో పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు విస్తృతంగా పర్యటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. మోసపూరిత పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని వారు సూచించడం జరిగింది గతంలో పోలిస్తే గ్రామాలలో అభివృద్ధి పనుల ముందే కనిపిస్తుంది అన్నారు. అభివృద్ధిని చూసి వారు లేక కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేద వర్గాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తూ వారి సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి జరిగింది అని వారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన సీఎం కేసీఆర్‌కి అందరూ అండగా నిలవాలని కోరారు.

ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని మళ్ళీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి పేదల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని తనను మరోసారి ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు.

ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అనేక రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిరంతరం పినపాక నియోజకవర్గం శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడిని ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించాలని వారు సూచించారు, నిరంతరం పార్టీ కార్యకర్తలకు ఆపద అంటే నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు ప్రజాప్రతినిధులకు వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ప్రజలకు తెలియజేసే విధంగా చేయాలని సూచించారు.

# నేడు ఆర్ఎస్పీ కొత్తగూడెం రాక

- గూడెంలో ఎన్నికల శంఖారావం పూరించనున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్
- వేలాది మందితో భారీ బహిరంగ సభ
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో అగ్రవర్ణ ఆధిపత్యంలో ఉన్న బీఆర్ఎస్ పాలనను కూకటివేళ్ళతో పెకిలించేందుకు నడుంబిగించిన బీఎస్పీ ముఖ్య మంత్రి అభ్యర్థి,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ బుధవారం కొత్తగూడెం రానున్నారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తెలిపారు.స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్పి పర్యటన వివరాలను తెలిపారు. స్థానిక ఓల్డ్ బస్ డిపో నుంచి వేలాది మంది కార్యకర్తలతో ర్యాలీగా సూపర్ బజార్



నుంచి బస్టాండుకు చేరుకొని అక్కడ అమరవీరులకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాళులు అర్పించనున్నారని,అనంతరం కొత్తగూడెం క్లబ్ లో ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారని తెలిపారు.పార్టీ అంతర్గత సర్వేలలో,పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలలో కొత్తగూడెం నియోజకవర్గం లో బీఎస్పి గెలుపు ఖాయమని తేలిందన్నారు. కొత్తగూడెం క్లబ్ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువజన,మహిళా విభాగం నాయకులు,స్వేరో దాని అనుబంధ సంఘాల నాయకులు, బహుజన వాదాన్ని బలపరిచే వారు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.






## తప్పనిసరి నిబంధనలు పాటించాలి

- కొత్తగూడెం వన్ టౌన్ సిఐ ఎం కరుణాకర్
- వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల ముమ్మర తనిఖీ
- ధృవపత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.20లక్షల నగదును సీజ్

**శామ్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

సాధానరణ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ పోలీసులు అప్రమత్తం అయ్యిరు. కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే వదిలేస్తున్నారు. ఈ తనిఖీలో ఎలాంటి ధృవపత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.లక్ష 20ల నగదును సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఎం కరుణాకర్ మాట్లాడతూ జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరి నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో పట్టుబడిన డబ్బులకు సరైన ఆధారాలను చూపితే ఆ డబ్బును తిరిగి ఇచ్చేయడం జరుగుతుందన్నారు. సరైన ధృవపత్రాలు లేకుండా డబ్బులు తరలిస్తే కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహన తనిఖీలను ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావలిని అందరూ పాటించాలని, వాహన తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు బి శ్రీనివాస్, జి విజయ, హెచ్‌సి ఎస్‌కె గని, సిబ్బంది వీరన్న, శంకర్ చారి, సంపత్ పాల్గొన్నారు.



## స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం అధ్యయనం

- ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకులలో పదమూడు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ శాస్త్రవేత్తలు

**హైదరాబాద్, అక్టోబర్ 2023:**

స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకులలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) లోని ప్రముఖ శాస్త్రవేత్తలు పన్నెండుమంది పేర్కొనబడ్డారు. ఈ విశిష్ట శాస్త్రవేత్తలు: డా గుళ్ళపల్లి ఎన్ రావు, ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్, డా సావిత్రి శర్మ, ప్రొఫెసర్ జిల్ కీఫ్, డా ప్రశాంత్ గర్గ్, ప్రొఫెసర్/డా మొహమ్మద్ జావేద్ అలీ, డా అనిల్ కె మండల్, డా స్వాతి కలికి, డా రోహిత్ ఖన్నా, డా తారాప్రసాద్ దాస్, డా.సయన్ బసు, డా.రాజనారాయణన్ అదనంగా, పరిశోధనా విభాగంలో డైరెక్టర్ ఎమిరిటస్ డా శివాజీ సిసింతి మైక్రోబయాలజీ రంగంలో గుర్తించబడ్డారు. ఈ అద్భుతమైన విజయం ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకుల జాబితాలో వరుసగా నాలుగవ సంవత్సరం పేర్కొనబడటాన్ని సూచిస్తుంది. "రోగికి ప్రథమ స్థానం ఇవ్వడం మరియు అత్యున్నత నైతిక ప్రమాణాలను కొనసాగిస్తూ ఐక్యత, కలసికట్టుతనం అనే మౌలిక విలువలపై ఎల్విపిఇఐలో పరిశోధన ఆధారపడి ఉన్నది. సంస్థ పరిశోధనా కార్యకలాపాలు కేవలం వైద్య అధ్యయనాలకు పరిమితం కాకుండా, ప్రజారోగ్యం, మౌలిక విజ్ఞానం, దృష్టి పరిశోధన, మరియు స్టెమ్ సెల్స్, జన్యు సవరణ, మరియు 3డి టిష్యూ ముద్రణతో కూడిన అత్యాధునిక అనువాద అధ్యయనాలకు విస్తరించాయి" అన్నారు డా సయన్ బసు, పరిశోధన అధిపతి, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ. ముఖ్యంగా, ఎల్విపిఇఐలోని ప్రముఖ శాస్త్రవేత్తలు ఏడుగురు వారి జీవితకాల అనులేఖనాల ఆధారంగా ఈ విశిష్టతకు అర్హులయ్యారు: డా గుళ్ళపల్లి ఎన్ రావు, స్థాపకులు, డిస్టింగ్విష్ చైర్ ఆఫ్ ఐ హెల్త్, ప్రొఫెసర్ డి.బాలసుబ్రమణియన్, డైరెక్టర్ ఎమిరిటస్, రిసర్చ్, డా సావిత్రి శర్మ, డైరెక్టర్ ఎమిరిటస్, లాబొరేటరీ సర్వీసెస్, ప్రొఫెసర్ జిల్ కీఫ్, విజిటింగ్ ప్రొఫెసర్, డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ప్రొఫెసర్/డా మొహమ్మద్ జావేద్ అలీ, సీనియర్ ఆక్యులోప్లాస్టిక్ క్లినీషియన్, సైంటిస్ట్, డా.అనిల్ కె మండల్, సీనియర్ గ్లకోమా క్లినీషియన్, సైంటిస్ట్.

# కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్‌కి ఇవ్వాలి

- కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచు కోట
- కొత్తగూడెం టికెట్ బీసీలకు కేటాయించాలి
- సోషల్ మీడియాలో అనవసర ప్రచారం నమ్మకండి..
- అధికారపూర్వకంగా లిస్ట్ వచ్చే వరకు కార్యకర్తలు ఓపికతో ఉండాలి
- ఏ,బి బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య, రాయల శాంతయ్య,
- కాంగ్రెస్ అభ్యర్థికే కొత్తగూడెం టికెట్ ఇవ్వాలని పట్టణ, మండల అధ్యక్షులు ఏకగ్రీవ తీర్మానం



**శామ్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్‌కి ఇవ్వాలని, కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచు కోట అని, బీసీల ఓటు బ్యాంక్ ఎక్కువగా ఉన్న కొత్తగూడెం టికెట్ బీసీలకు కేటాయించాలని, సీపీఐకి టికెట్ కేటాయించారంటూ సోషల్ మీడియాలో అనవసర ప్రచారం నమ్మకూడదని, అధికారపూర్వకంగా లిస్ట్ వచ్చే వరకు కార్యకర్తలు ఓపికతో ఉండాలని బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక పట్టణ పరిధి సూర్య ప్యాలస్ నందు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి.బ్లాక్ అధ్యక్షులు శాంతయ్య,ఎ బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య చౌదరి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచు కోట కాంగ్రెస్ పార్టీ టికెట్ నియోజకవర్గానికి కేటాయించాలని నియోజకవర్గ పట్టణ,మండల అధ్యక్షులు ఎకగ్రీవంగా నిర్ణయించారు. కావున అధిష్టానం దృష్టిలో పెట్టుకొని సిపిఐతో పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీకి టికెట్ ఇవ్వాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ ఎక్కువ 1985 నుండి కూడా కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్ కే కేటాయిస్తూ వస్తున్నారు సిపిఐ నాయకులు అర్దం చేసుకొని వారి బలం ఎక్కడ ఉందో అక్కడ నుండి పోటీ చేస్తే మంచిది, అనవసరమైన తప్పుడు ప్రచారాలు చేయకూడదు నిన్న నారాయణ కూడా ఇంకా పొత్తు కుదరలేదునీ తెలిపారు సోషల్ మీడియాలో అనవసర ప్రచారం చేయకూడదని అధికారపూర్వకంగా లిస్ట్ వచ్చే వరకు ఓపికతో ఉండాలని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నాలుబైఅయిదు వేల సభ్యత్వాలు చేశామని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారని అధిష్టానంకి విన్నవించుకున్నారు. నియోజకవర్గంలో పోయిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. పొత్తు లేకపోయినా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుందినీ ముక్త కంఠంతో తెలిపారు. కొత్తగూడెంలో బీసీ సామాజిక ఓటర్ల్ ఎక్కవా మంది ఉన్నారు బీసీ సామాజిక వర్గంకి కొత్తగూడెం సిట్ కేటాయించాలి గెలుపు సునాయాసంగా గెలుస్తుంది. సిపిఐ పార్టీ వారు కొత్తగూడెంలో కాకుండా వేరే ఎక్కడైనా పొత్తులో భాగంగా తీసుకోవాలని నియోజకవర్గ పట్టణ/మండల అధ్యక్షులు ఎకగ్రివతీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.బ్లాక్ అధ్యక్షులు చావా వీరయ్య చౌదరి, బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్యా, కొత్తగూడెం పట్టణ పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి రాజ శేఖర్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లీ రాజు, ఐఎన్‌టియూసీ వైస్ ప్రెసిడెంట్ కాలం నాగభూషణం, కొత్తగూడెం పట్టణ మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులాం మతిన్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జేరినా, కొత్తగూడెం పట్టణ మైనార్టీ ఉపాఅద్యక్షులు మహ్మద్ అక్బర్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ పక్రొద్దిన్, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్, పట్టణ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాదర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, పాంచాల నాగభూషణం, కలిపాక సత్యనారాయణ, సారంగాఫణి, నాగేంద్ర, మొద్దు శీను, థామస్, సాంబయ్య, దేవ తదితరులు పాల్గొన్నారు.



## దక్షిణ భారతదేశంలోకి

# 'బుగాటి' ప్రవేశం

- హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్‌లో స్టోర్
- వచ్చే ఏడాది మధ్య నాటికి దేశంలోని మొదటి పది నగరాల్లోకి..
- త్వరలో బెంగుళూరు, పూణేలో..
- వచ్చే ఆరు నెలల్లో విశాఖపట్నం, రాజమండ్రిలో కూడా..




**హైదరాబాద్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

యూరోపియన్ ఫుట్‌వేర్ బ్రాండ్ 'బుగాటి' హైదరాబాద్‌లోని తన స్టోర్ ద్వారా దక్షిణ భారతదేశంలోకి ప్రవేశించింది. హైదరాబాదులోని ఇనార్బిట్ మాల్‌లో హై ఫ్యాషన్ పాదరక్షల బ్రాండ్ బుగాటి శైలి, అధునాతన అబ్బురపరిచే ప్రదర్శనగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగాటి పాదరక్షలు చాలా ప్రసిద్ధి చెందినవన్నారు. ఈ బ్రాండ్ హైదరాబాద్‌కు రావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. దక్షిణ భారతదేశంలో ఇది మొదటి స్టోర్ అన్నారు. అంతర్జాతీయ నగరాల్లో ఒకటిగా హైదరాబాద్ గుర్తింపు పొందిందని తెలిపారు. ఐటీ, ఇతర కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. కంపెనీలు హైదరాబాద్ కంటే బెంగుళూరును ఎక్కువగా ఇష్టపడతాయని సాధారణ నమ్మకమని, కానీ ఇక్కడ ఒక సంస్థ హైదరాబాద్ మార్కెట్ సామర్థ్యాన్ని గుర్తించి బెంగళూరు, చెన్నై కంటే ముందు ఇక్కడ తన అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆస్టర్‌ముల్లర్ సీవోవో, రిటైల్ హెడ్ (భారతదేశం) సందీప్ బక్షీ మాట్లాడుతూ వైబ్రెంట్ సిటీ హైదరాబాద్‌లో మా స్టోర్ ను ఏర్పాటు చేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. మా లక్ష్యం వినియోగదారుల వ్యక్తిత్వం, ప్రత్యేకత, అధునాతన ప్రతిబింబించేలా మా వస్తువులను నిరంతరం అభివృద్ధి చేయడమేనన్నారు. మా ఆటం వింటర్ 23 సేకరణ ఆ పని చేస్తుందన్నారు. హైదరాబాద్ స్టోర్ దక్షిణ భారతదేశంలోనే మొదటి స్టోర్ అన్నారు. ఢిల్లీ, ఇండోర్‌లో స్టోర్‌లు ఉన్నాయన్నారు. ఇది భారతదేశంలో మూడవ స్టోర్ అన్నారు. బెంగళూరు, పూణేలో స్టోర్‌లు ఫైనలైజ్ అయ్యాయన్నారు. వచ్చే ఏడాది మధ్య నాటికి భారతదేశంలోని మొదటి పది నగరాలను చేరుకోవడమే మా లక్ష్యమన్నారు. పది స్టోర్లకు రూ.20 కోట్ల పెట్టుబడి పెడుతున్నామన్నారు.

# బీఆర్ఎస్ దూకుడు..

## ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఐదు నియోజకవర్గాల్లో సభలు

- హాజరు కానున్న గులాబీ బాస్, సీఎం కేసీఆర్
- 27న పాలేరు, 1న ఇల్లందు, సత్తుపల్లి
- 5న ఖమ్మం, కొత్తగూడెంలో ఏర్పాటు
- భారీ ఏర్పాట్లు చేయనున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఐదు నియోజకవర్గాల్లో సభలు

**శామ్, అక్టోబర్10(కెరటం ప్రతినిధి)**

ఈ సారి జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల క్షేత్రంలో అన్ని పార్టీల కంటే బీఆర్ఎస్ ముందున్నది. శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే దాదాపు అన్ని సీట్లకు బీఆర్ఎస్ తన అభ్యర్థులను ప్రకటించింది. నెలన్నర కిందట (ఆగస్టు 21) బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తమ పార్టీ అభ్యర్థుల జాబితా ప్రకటించారు. మొత్తం 119 నియోజకవర్గాలు ఉండగా అందులో 115 స్థానాలకు అభ్యర్థులను ఒకేసారి ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇప్పుడు కూడా అదే రీతిలో ఎన్నికల ప్రచార సమర శంఖాన్ని పూరించేందుకు ఈ నెల 15నుంచి బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లనున్నారు. దీనిలో భాగంగా ఏఏ తేదీల్లో ఎక్కడెక్కడ సభలు నిర్వహిస్తారో ఆ తేదీలను బీఆర్ఎస్ పార్టీ మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థుల జాబితాను ముందుగానే ప్రకటించడంతో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకుపోతోంది. దీనిలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఐదు నియోజకవర్గాల్లో సభలు నిర్వహించనున్నారు. ఈ నెల 27న పాలేరులో సాయంత్రం 1గంటకు, నవంబర్ 1న సత్తుపల్లిలో మధ్యాహ్నం 1 గంట నుంచి 2గంటల వరకు, ఇల్లందులో 2 నుంచి 3 గంటల వరకు సభ నిర్వహించనున్నారు. అనంతరం నవంబర్ 5న కొత్తగూడెంలో మధ్యాహ్నం 1 నుంచి 2గంటల వరకు, అదే రోజు సాయంత్రం 2 నుంచి 3గంటల వరకు సభ నిర్వహించనున్నారు. ఈ సభల విజయవంతానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు. భారీ జన సమీకరణే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.